



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 25 జూన్ 2025 - పేజీలు 8

## గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్‌లో..

# అరాచకం

గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్‌లో అరాచకం రాజ్యమేలుతోంది. ఆర్టీసీ డిపోలో ఉన్న అన్ని షాపుల్లోనూ పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోంది. నాసిరకం తినుబండారాలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆర్టీసీ అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. డిపోలో ఏ షాపులోకి వెళ్లినా. ఏం కొనాలన్నా ప్రయాణికులు జేబులు ఖాళీ చేసుకోవాల్సిందే. షాపు యాజమాన్లు చెప్పిందే వేదం.. వాళ్లు చెప్పిందే రేటు.. ఇక్కడ ఎంఆర్పి రేట్లు గురించి ఎవరూ పట్టించుకోరు. కనీసం ఆర్టిసి డిపో మేనేజర్‌కి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కి, ఇక్కడున్న అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వాళ్ళ చెవికి ఎక్కదు. ప్రయాణికులు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదు. ఇక డిపోలో ఉన్న అనౌన్స్‌మెంట్ ద్వారా “డిపోలో ఉన్న షాపుల్లో ఎమ్మార్పీ ధరకు ఎక్కువగా అమ్మితే తన దృష్టికి తేవాలని చర్యలు తీసుకుంటామని చెబుతూ ఉంటారు. అనౌన్స్‌మెంట్ మిగతా 3వ పేజీలో

- యూరిన్, మూత్రశాలకు వెళ్లాలంటేరూ.10 చెల్లించాల్సిందే
- ఎమ్మార్పీని మించి అధికంగా భారీ వసూళ్లు
- నాసిరకం నాణ్యతలేని అశుభ్ర తినుబండారాలు విక్రయం
- ఆర్టీసీ అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్న ప్రయాణికులు
- చోద్యం చూస్తున్న డిపో మేనేజర్
- మల, మూత్రశాలలో దుర్గంధం
- షాపుల నిర్వాహకుల దోపిడీకి గురవుతున్న ప్రయాణికులు


ఇక్కడ యూరిన్‌కు వెళ్లినా, బాత్రూంకి పోవాలన్నా రూ.10 నుండి రూ.15 చెల్లించాలి.... బయట వైపు ఉన్న బాత్రూం అశుభ్రంగా, దుర్గంధం వేద జల్లుతూ ఉంటాయి.. శుభ్రం చేసే వారెవరూ లేరు.. ఏ బాత్రూంకి వెళ్ళాలన్నా ముక్కు మూసుకోవాల్సిందే.. ఈ బాత్రూంకి వెళ్లారంటే రోగం వచ్చినట్లే.. బాత్రూం, టాయిలెట్ లకు వెళ్లే ప్రయాణికుల నుంచి నిర్వాహకులు ముక్కు పిండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.. అదేమంటే బయటకు నెట్టేస్తున్నారు.. ఇంత ఘోరమైన అరాచకం జిల్లా కేంద్రమైన గుంటూరులోని ఎన్టీఆర్ బస్ స్టేషన్ లో కొనసాగుతోంది.. డబ్బులు లేనివాళ్లు బాత్రూమ్, లెట్రిన్ కి వెళ్లే పరిస్థితి లేదు.. ఇక ఈ డిపోలో నిత్యం ఆర్టిసి అధికారులు తిరుగుతూ ఉంటారు. బాత్రూల వద్ద జరిగే ఘోర అరాచకం ఆపేవాళ్లే లేకుండా పోయారు.. గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్ లో మాత్రం ఎంఆర్పి రేట్లు కన్నా ఎక్కువ విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని.. తమ దృష్టికి తేవాలని అనౌన్స్మెంట్ చేస్తుంటారు.. కానీ ఇవి ఎక్కడా అమలు కావటం లేదు. ఇక బాత్రూంలో వద్ద యూరిన్ కి వెళితే రూ.2 , లెట్రిన్ కి వెళితే రూ.5 అని ఆర్టీసీ అధికారులు బోర్డులు పెడుతున్నారు.. ఈ రేట్లు అమలు చేయలేని అధికారులు బోర్డులు ఎందుకు పెడుతున్నారు? ఎక్కడా లేని అరాచకం గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్ లో జరుగుతుంటే రీజనల్ మేనేజర్ స్థాయి అధికారులు ఏం చేస్తున్నారు? ఇక ఎవరైనా ఫిర్యాదు చేస్తే పట్టించుకోరు. ఆర్టీసీ అధికారులు లెక్కలేనితనంగా వ్యవహరిస్తున్నారు.. అధికారులు రేట్లు పెట్టిన బోర్డులు కనిపించకుండా, చీపుర్లు, చొక్కాలు, బ్రష్లు తగిలిస్తున్నారు. ఇవి అధికారుల కళ్ళకు కనిపించడం లేదా? బాత్రూమల్లో లైట్లు వెలగవు.. నీళ్లు పోయారు.. ఒకటే దుర్గంధం... సిగరెట్టు పీకలు, చుట్టలు, ఇలా రకరకాల వ్యర్థాలు బాత్రూంలో దర్శనమిస్తుంటాయి. వాటిలోకి వెళితే వాంతులు.. రోగాలే.. ఇక వెలుపల వైపు ఉన్న బాత్రూం లు రోగాల పుట్టలా మారాయి.. శుభ్రం చేయించే అధికారి లేరు.. కంపు కొడుతూ ఉంటాయి... డిపోలో ఉన్న బాత్రూం, లెట్రిన్ లోకి పోదామంటే నిర్వాహకులు జేబులు ఖాళీ చేస్తున్నారు....

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక
సూర్య బ్యూరో











### రేపు సీఎం చంద్రబాబు

## గుంటూరు పర్యటన

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్**

ఈ నెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు నగరంలో పర్యటన చేసే మార్గాల్లో జిఎంసి, పోలీస్ విభాగాలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఇన్నర్ రింగ్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ నుండి జేకేసి కాలేజి రోడ్ వైపుగా మిగతా 3వ పేజీలో

### నేడు పిసిసి అధ్యక్షురాలు

## షర్మిల గుంటూరు రాక



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నేడు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు షర్మిల గుంటూరు వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు మంగళవారం తెలిపారు. షర్మిల రెడ్డి గుంటూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేస్తున్న సందర్భంలో పెద్ద ఎత్తున స్వాగత సన్నాహాలు ఏర్పాటు చేస్తున్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాటం, ప్రభుత్వాల వైఫల్యాలు తదితర అంశాలపై విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



## టూర్ వార్ నడుస్తోంది..!

### మాజీ సీఎం టూర్లు వార్గా మారుతున్నాయా..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో టూర్ వార్ నడుస్తోంది. వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ టూర్లు చేస్తూంటే అది వార్ గా మారుతోందా లేక మారుస్తున్నారా అన్న చర్చ అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. ఏపీలో టూర్ వార్ నడుస్తోంది. వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ టూర్లు చేస్తూంటే అది వార్ గా మారుతోందా లేక మారుస్తున్నారా అన్న చర్చ అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. అంతకు ముందు రాప్తాడు, ఆ తరువాత తెనాలి, నిన్న మిగతా 3వ పేజీలో

## గుంటూరు కాపు హాస్టల్లో అడ్మిషన్ల ప్రకటన



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెలగ అభ్యుదయ సంఘం కార్యదర్శి బాలిశెట్టి విజయుకుమార్ మంగళవారం మాట్లాడుతూ తెలిపారు. గుంటూరు కాపు హాస్టల్లో కొత్త అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, దూర ప్రాంతాలు అలాగే ఇతర జిల్లా కాపు విద్యార్థులకు అవకాశం కలదు. అర్హత కలిగిన విద్యార్థులు ఇంటర్మీడియట్ నుండి పీహెచ్.డి వరకు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్నవారు (ఎంబీఏ, ఎంసీఏ,, సిఏ, సిపిటి, మొదలైనవి) సివిల్ సర్వీసులు, గ్రూప్స్, ఎస్ఎస్సి, బ్యాంక్ పీవోస్ మొదలైన పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో ఈ అవకాశం అందించబడుతుంది. అర్హులైన విద్యార్థులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది. ఈ సందర్భంగా గుంటూరు కాపు హాస్టల్లో జరిగిన మీడియా సమావేశంలో ప్రముఖులు పూరిబండి శ్రీకాంత్, దేగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వివరాలకు తెలగ అభ్యుదయ సంఘం గుంటూరు కాపు హాస్టల్, సెల్ 8520871568,8686555999 సంప్రదించాలన్నారు. అడ్రస్ కాపు విద్యార్థి వసతి గృహం, విజయ దుర్గ నగర్, హొసన్నా మందిర్ వెనుక, గోరంట్ల, గుంటూరు.

## ఉర్దూ పాఠశాల్లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక వరవకట్టలోని ఆజాద్ ఉర్దూ పాఠశాలలో మంగళవారం ఓవైసీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, బ్యాగులు, పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పట్టణ వన్ టౌన్ సిఐ ఎంవి. చరణ్, ఎస్ఐ వంశీకృష్ణలు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ చరణ్ మాట్లాడుతూ తల్లిదండ్రులను తమ పిల్లలను కచ్చితంగా చదివించి విద్యావంతులను చేయాలన్నారు.విద్య ద్వారా విద్యార్థుల ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు షేక్ కరీముల్లా, 17వ వార్డు ఇన్చార్జి షేక్. కరీముల్లా, షేక్, సుభాని, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా రహిత సమాజ స్థాపనకు కృషి చేయండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపేటలోని దొడ్డపనేని ఇందిర మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మలేరియా మాసోత్సవములపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి వేముల ప్రియాంక మాట్లాడుతూ నీటి నిల్వలు దోమలు ఆవాసాలుగా మారుతాయని అన్నారు. దోమల ద్వారా వివిధ రకాలైన వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని అన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసు కోవాలని, తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ 2030 నాటికి మలేరియా రహిత భారత దేశంగా ఏర్పడాలని ఆకాంక్షించారు. మలేరియా నివారణ చర్యలపై ఇతరులకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర రాఘవయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎం. స్వప్న, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు,హెల్త్ అసిస్టెంట్ షేక్ రషీద్, సయ్యద్ కరిముల్లా, సంకాశరత్ బాబు, ఏఎన్ఎం జవ్వాజి లక్ష్మీతులసి, ఆశాకార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## పలువురు మంత్రులను కలిసిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు వెలగపూడి సచివాలయం నందు క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి పట్టణంలోని కోడెల శివప్రసాద్ రావు స్టేడియం నందు జరగవలసిన అభివృద్ధి మరియు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని మరమ్మత్తుల కార్యక్రమల గురించి వివరించారు అనంతరం రోడ్లు భవన నిర్మాణాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసి కోటప్పకొండ దేవస్థానం ఘాట్ రోడ్ మరమ్మత్తుల గురించి వివరించారు నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు ను కలిసి కోటప్పకొండ వద్ద గాల ఎన్ఎస్పి కాలువ మరమ్మత్తుల పనుల వివరించారు మంత్రులకు సమస్యలపై వినతి పత్రాలను అందించారు విజయవాడలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయన్ని సందర్శించారు డిప్యూటీ డైరెక్టర్ వెంకటాచలంను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను సైబర్ సెక్యూరిటీ గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పులిమి రామిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, జాగర్లమూడి హనుమంతరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి
- అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టౌవ్‌లు, వంట సామాగ్రి పంపిణీ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు 24వ డివిజన్ అంకమ్మ నగర్ లోని అంగన్వాడి స్కూల్ నందు నియోజకవర్గంలోని 150 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు మరియు వంట సామాగ్రి పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి, కిట్ లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణి చేసారు. తొలుత ప్రీ స్కూల్ విద్యను ముగించుకొని వెళ్తున్న బాలలకు వినూత్నంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ను జరుపుకొని సర్టిఫికెట్లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి అందజేశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ స్కూళ్లలో గ్యాస్ కొరతను అధిగమించేందుకు ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్), ఇతర సామాగ్రినిని అందిస్తున్నదని, ఇందులో భాగంగా నేడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 150 అంగన్వాడీ కేంద్రాలకు 10వేలు విలువ చేసే వంట సామాగ్రిని అందజేశారు. అంగన్వాడీ స్కూళ్లలో మెరుగయిన వసతులు కల్పించటం కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యరాణి కృషి చేస్తున్నారని, అదేవిధముగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో లక్షలాది మంది తల్లులకు తల్లికి వందనం ద్వారా లబ్ది చేకూర్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, సరోజినీ, మేరీ, కార్పొరేటర్ అడకా పద్మావతి, రాజీవ్ ఆనంద్, చెంబేటి మణి కుమారి, లామ్ నవమి, గాడిదపాటి కోటేశ్వరావు, కామినేని చంద్ర, ముత్తినేని రాజేష్, షేక్ బాబు, బుడే, తుమ్మల నాగేశ్వరావు, పఠాన్ ఇమ్రాన్, సైదా, సాల్మన్ రాజు, యాకోబు, మొవ్వా వేణుబాబు, గుర్రం ప్రసాద్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి



- గంజాయిపై ఉక్కుపాదం మోపండి
- స్కూల్ వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించండి
- ట్రాఫిక్ సమస్య రానివ్వకండి
- పోలీసు అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీసు అధికారులకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మంగళవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో నియోజకవర్గంలోని పోలీసు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏడాది కాలంలో గుంటూరు నగరంలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ వంటి అంశాలపై వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ త్వరలో కొత్తపేట పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి ప్రపోజల్స్ సిద్ధం చేయాలన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపాలని, ఎక్కడైనా గంజాయిని ప్రోత్సహించినా సేవించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే తన సొంత నిధులు అందించి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో స్కూల్ ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్లకుండా చూడాలని, వీటిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రోడ్ల పక్కన ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా ఉండే వాహనాలను నియంత్రించాలన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైనన నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. లాడ్జిలలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని సూచించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను సావధానంగా ఆలకించాలని చెప్పారు. పోలీసులకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు..! - కూటమి సర్కారు నిర్ణయం




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో ఆటో డ్రైవర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు వాహన మిత్ర పేరుతో ఆటో డ్రైవర్లకు ఏడాదికి 10 వేల చొప్పున సాయం అందించే వారు. జగన్ నవరత్నాల హామీ అమలులో భాగంగా ఇలా ఇచ్చే 10 వేల రూపాయలతో వారు ఆటోలకు చిన్న చిన్న రిపేర్లు, ఇన్సూరెన్స్ తీసుకోవడం వంటివి చేసేవారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వారికి ఈ సాయం నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు సభలో సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించిన చంద్రబాబు.. అదే సమయంలో ఆటో డ్రైవర్లను కూడా ఆదుకుంటామని వెల్లడించారు. దీంతో ఆటో డ్రైవర్లకు ఊరట కలగబోతోంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేయనున్న నేపథ్యంలో తమకు ఇబ్బందులు ఉంటాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. దీంతో వారికి కూడా అదే రోజు సాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. వాస్తవానికి ఇప్పటివరకూ ఆటో డ్రైవర్లకు సాయంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ చంద్రబాబు ఉన్నట్లుండి ఇలా ఆటో డ్రైవర్లకు సాయంపై చేసిన ప్రకటనపై చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఏడాదికి 10 వేల రూపాయలు సాయంగా ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు చంద్రబాబు కూడా దానికి పేరు మార్చి అదే మొత్తం ఇస్తారా లేక అంతకన్నా ఎక్కువే ఇస్తారా అన్నది చూడాల్సి ఉంది. అప్పట్లో అందిన 10 వేలు ఇచ్చినా చాలని ఆటో డ్రైవర్లు చెప్తున్నారు.

# గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్‌లో "అరాచకం"







(మొదటి పేజీ తరువాయి)

చేస్తూనే ఉంటారు.. ఇక్కడ అధిక ధరకు విక్రయిస్తూనే ఉంటారు.. ఇది గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్ లో జరుగుతున్న దోపిడీ.. ఇక కాలం చెందిన పదార్థాలు అమ్మకాలు జరుగుతూ ఉంటాయి... నాణ్యతలపించిన బిస్కెట్లు.. నకిలీ బిస్కెట్లు బయట మార్కెట్లో ఎక్కడా దొరకని బిస్కెట్ ప్యాకెట్లు ఇక్కడ అధిక రేట్లకు విక్రయిస్తూ ఉంటారు.. ఏ తినుబండారాన్ని కదిలించినా గూబ పగిలిపోయే రెట్లు చెబుతారు... నిల్వ ఉన్న సమోసాలు.. కాలం చెల్లిన బిస్కెట్లు.. బ్రెడ్లు ఇతర తినుబండారాలు ఇక్కడే విక్రయిస్తూ ఉంటారు. ఇక పాప్ కార్న్ ధరలు మండిపోతాయి. తూకం ఉండదు.. ఈ వ్యాపారి చెప్పింది రేటు.. నాసిరకం, పనికిరాని మొక్కజొన్నలు తెచ్చింది అందులో నూనె పోసి పాప్ కార్న్ తయారుచేసి విక్రయిస్తున్నారు. తోకం ఉండదు. ధరలు అదిరిపోతుంటాయి. ఇది ఒక మోసం బిజినెస్ గా మారింది.. దీనికి షాపుల వాళ్ళు కొన్ని కారణాలు కూడా చెబుతున్నారు. ఇక ఆర్టీసీ యాజమాన్యం మాత్రం ఇక్కడ పెద్ద ఎత్తున అక్రమ వ్యాపారులను ప్రోత్సహిస్తోంది. అడుగుల లెక్క షాపులు ఇచ్చి లక్షలాది రూపాయలు అద్దెలు వసూలు చేసుకుంటూ. ఎన్టీఆర్ బస్టాండ్ లో ప్రజల సొమ్ముతో పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తోంది. ప్రయాణికులకు వసతులు కల్పించడం మానేసి డిపోలో పెద్ద ఎత్తున అద్దెలు వసూలు చేస్తూ ఆదాయం సమకూర్చు కుంటోంది. ప్రతి నెల ఆర్టీసీ డిపోలో ఉన్న షాపుల నుండే లక్షలాది రూపాయలు అద్దెలు వసూలు చేస్తోంది. ఇక పెద్ద మొత్తంలో అద్దెలు కట్టాల్సి ఉండటంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా తమ షాపులో ఉన్న వస్తువులను అమ్ముకుంటున్నారు. ఆర్టీసీ బస్సుల నుండి ఆదాయం సమకూర్చటంలో ఏమాత్రం పట్టించుకోని అధికారులు షాపుల నుండి అద్దె ద్వారా అధిక మొత్తంలో వసూలు చేయటంలో కనపరుస్తున్న శ్రద్ధ ఆర్టీసీ బస్సులు నడిపే విషయంలో ఏమాత్రం కనబరచడం లేదు. ఇక డిపోలో మస్తులు నవమాత్రంగా ఉన్నాయి. ఎంతోమంది ఆర్టీసీ సిబ్బంది డిపోలో నిత్యం తిరుగుతూ ఉంటారు.. ఇక్కడున్న వసతులు, లోపాలు, షాపుల యాజమాన్యం చేస్తున్న దోపిడీ గురించి ఏమాత్రం పట్టించుకోవటం లేదు. బయట మార్కెట్లో ఏవైతే ఎక్కువ రేటు ఉన్నాయో వాటికి రెండింతలు ఇక్కడ వసూలు చేస్తూ ఉంటారు. కాలం చెల్లిన మంచినీళ్ల బాటిల్స్ విక్రయిస్తారు.

లీటర్ బాటిల్ కి రూ. 30 చెల్లించాలి. అర లీటర్ బాటిల్ కు రూ.25 నుంచి 20 వసూలు చేస్తా రూ. కొత్తరకం మంచినీళ్ల బాటిల్స్ ఇక్కడ కనిపిస్తాయి. ఇదే రకమైన దోపిడీ అని ప్రయాణికులు చర్చించుకుంటూ ఉంటారు. బిస్కెట్ ప్యాకెట్, కూల్ డ్రింక్స్, ఇతర వస్తువులు ఏవి కొనాలన్నా ఇక్కడ గూబ గుయ్యి మంటుంది. డిపోలో మరుగుదొడ్ల దగ్గర మరో అరాచకం రాజ్యమేలుతోంది. ఇంత దారుణమైన పరిస్థితులు ఎక్కడా కనిపించవు. యూరిన్ , మూత్రశాలల కు పోవాలంటే రూ.10 నుండి చెల్లించాల్సింది. లేదంటే బాత్రూం, మూత్రశాలల నుండి అక్కడ ఉన్న నిర్వాహకులు బయటకు నెట్టేస్తారు. అదేమంటే మేం కాంట్రాక్టుకు తీసుకుందాం., అద్దె ఎక్కువ కట్టాలి... మాకు డబ్బులు ఎలా... అది నిర్వాహకులు ఎదురు ప్రశ్న వేస్తారు... ఒక్క మూత్రశాలల నుండి కాంట్రాక్టర్ రోజుకు రూ. 17వేల నుంచి రూ. 20వేల వరకు నెలకు మొత్తం సుమారు రూ. 5.05 లక్షల నుండి రూ.5.50 లక్షల వరకు ఎన్టీఆర్ బస్టాండ్ లోని ఆర్టీసీ అధికారులకు చెల్లిస్తున్నారంటే పరిస్థితి దరిద్రంగా ఉంది అర్థం చేసుకోవచ్చు. దీనిని బట్టి ఆర్టీసీ అధికారులు ఆదాయం పెంచుకోవటం కోసం ప్రయాణికుల మల, మూత్రలను కూడా వదలటం లేదు. వీటిపై కూడా పన్ను వసూలు చేస్తున్నారంటే ఎంత ఘోరంగా ఉందో అవగతం చేసుకోవచ్చు. ఇక బాత్ రూమ్లు నిర్వహణ ఘోరంగా ఉంది. దుర్వాసన వస్తూ ఉంటుంది. దీనిపై ఆర్టిసి అధికారుల పర్యవేక్షణ కొరబడింది. ఆర్టీసీ అధికారులు మాత్రం యూరిన్ కి వెళ్లే వారి వద్ద నుండి రూ.2, బాత్రూం కు రూ.5 బస్సులు చేయాలని కోర్టులు పెట్టారు. నిర్వాహకులు ఆ బోర్డులు కనపడకుండా బట్టలు వేయటం, బాత్రూం క్లీన్ చేసే కర్రలు అడ్డుపెట్టడం చేస్తున్నారు. ప్రయాణికులకు ఆ రేట్లు కనపడకుండా అడ్డుకోవటమే. ఇక డిపో వెలుపల పాత గుంటూరు వైపు వెళ్లే బాత్రూంలను పాడుబెట్టారు. డిపో లోపల అధిక ధరలు వసూలు చేస్తున్నానని ప్రయాణికులు బయట ఉన్న మూత్రశాలలకు వెళ్లినా. అక్కడ నిలబడే పరిస్థితి లేదు. అక్కడ ముక్కు పుటాలు అదిరిపోయే దుర్గంధం వెదజల్లుతోంది. నీళ్ల వదలరు. కులాయిలు కూడా లేవు. పైపులు పగిలిపోయి ఉంటాయి. బాత్ రూమ్ లో పెట్టిన స్టోన్లు పగిలిపోయి ఉంటాయి. కనీసం వీటిని బాగు చేసి నీటి వసతయినా కల్పిద్దామని ఆలోచన అధికారులకు ఏమాత్రం లేదు. ఈ విషయం డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లినా ఆయన ఏమాత్రం స్పందించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. కనీసం సిబ్బందిని ఆదేశించడం కూడా ఆయన చేయడం లేదు. ఆర్టీసీ డిపోలో అధిక ధరలకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేయడం లేదు. పెనాల్టీలు వేయటం లేదు. పెనాల్టీలు వేసిన అవి వసూలు చేయడం లేదు. ఇంత ఘోరమైన పరిస్థితులు ఈ డిపోలో ఉంటే అధికారులు ఏం చేస్తున్నట్లు అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. డిపోలో ప్రయాణికులు కూర్చోవడానికి ఇనుప కుర్చీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. చాలా చోట్ల ఈ కుర్చీలు విరిగి పోయి, కూలిపోయి, వంగిపోయాయి. పలుచోట్ల ఈ కుర్చీల్లో ఆదమరిచి.కూర్చున్న ప్రయాణికులు బొక్క బోర్లా పడిన దాఖలాలు ఉన్నాయి. డిపోలో పర్యవేక్షిస్తున్న సిబ్బంది ఈ విషయాన్ని చూసి కూడా చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరం. డిపో మేనేజర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి ముందు ఆర్టీసీ డిపోలో జరుగుతున్న అధిక రెట్లు వసూలు దోపిడీని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మూత్రశాలలు బాగు చేయడంతో పాటు, అక్కడ వసూలు చేస్తున్న అధిక రెట్లను కట్టడి చేయాలి. నిల్వ ఉన్న సరుకులను గుర్తించి ఆ షాపులపై కేసులో నమోదు చేయాలి. నాణ్యతలేని తినుబండారాలు, ఎక్స్పైర్ అయిన బిస్కెట్లు, ఇతర వస్తువులను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలి.






## రేపు సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన

(మొదటి పేజీ తరువాయి)



గుజ్జనగుండ్ల సెంటర్, రింగ్ రోడ్, విద్యా నగర్ మెయిన్ రోడ్ వరకు ఏఎస్పీ రమణ మూర్తి, గుంటూరు ఆర్డీఓ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుంటూరు నగరంలో చేపట్టే ర్యాలీ, సభా కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే నేపధ్యంలో సభ జరిగే ప్రాంతాలు, ముఖ్యమంత్రివర్యులు వచ్చే మార్గాల్లో జిఎంసి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.

## టూర్ వార్ నడుస్తోంది..!

(మొదటి పేజీ తరువాయి)

పొదిలి, నేడు రెంటపాళ్ళ ఇలా జగన్ ఎక్కడికి వెళ్ళినా అది వివాదం అవుతోంది. ఒక పార్టీ నాయకుడిగా ప్రజా సమస్యల మీద ప్రజల దగ్గరకు వెళ్ళే హక్కు తమకు లేదా అని వైసీపీ అధినాయకత్వం ప్రశ్నిస్తోంది. అదే సమయంలో ఘర్షణల కోసమే టూర్లు చేస్తున్నారు అని అధికార పక్ష కూటమి విమర్శిస్తోంది. అంతే కాకుండా జగన్ టూర్లకు వెళ్ళిన చోట కూడా అనుకోని సంఘటనకు చోటు చేసుకుంటున్నాయి. రాప్తాడు పర్యటనకు వెళ్తే జగన్ వచ్చిన హెలికాప్టర్ మీద దాడి జరిగింది అన్నారు. జనాలను కంట్రోల్ చేసేందుకు పోలీసులను అవసరమైనంతగా పెట్టలేదని అన్నారు. అయితే వైసీపీ నేతలు క్యాడర్ వల్లనే అలాంటివి జరిగాయని ఎక్కువ మందితో జనసమీకరణ చేయడం ద్వారానే ఇలాంటివి చేస్తున్నారు అని కూటమి బదులిచ్చింది. తెనాలిలో సైతం భారీగా జనాలతో రావడంతో గందరగోళం ఏర్పడింది అని విమర్శలు అధికార కూటమి నుంచి వచ్చాయి. పొదిలిలో అయితే ఏకంగా పోలీసుల మీద మహిళల మీద వైసీపీ కార్యకర్తలు దాడులు చేసారు అని కేసులు కూడా కట్టారు. ఇక రెంటపాళ్ళ పర్యటనలో ఏకంగా జగన్ మీదనే కేసు ఫైల్ అయింది ఆయన ప్రయాణిస్తున్న కారు కిందన ఓ వృద్ధుడు పడి ప్రాణాలు పోగొట్టుకున్నారు అని వీడియో తాజాగా బయటకు రావడంతో అది రాజకీయ రచ్చగా మారింది. ఈ నేపధ్యంలో పార్టీ ముఖ్య నేతలతో పాటు సీనియర్లతో జగన్ ఒక కీలకమైన సమావేశాన్ని ఈ నెల 25న తాడేపల్లిలోని తన ఆఫీసులో నిర్వహిస్తారు అని అంటున్నారు. ఈ సమావేశం ద్వారా జగన్ సంచలన నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. జూలై 8న వైఎస్సార్ జయంతి వేడుకలు ఉన్నాయి. ఆ రోజు నుంచి జగన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడతారు అని అంటున్నారు. ఇలా వారానికి పది రోజులకు ఒక టూర్ చేస్తుంటే వివాదాలు సృష్టిస్తున్నారు అని వైసీపీ ఆరోపిస్తోంది. తమ నేతను ఇక జనాలకు దూరం చేయడంతో పాటు బయటకు తిరగకుండా కట్టడి చేసే ఎత్తుగడ కూడా ఉందని అనుమానిస్తోంది. దాంతో దానిని విరుగుడుగా జగన్ నిరంతరం జనంలో ఉండేలా వైసీపీ ప్లాన్ చేస్తోంది అని అంటున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండవ ఏడాది అయిన నేపధ్యంలో జనంలో వ్యతిరేకత మెల్లగా పెరుగుతోందని దాంతో జనం మధ్యనే వెళ్ళి ప్రభుత్వాన్ని నిలదీస్తే ఫలితం ఉంటుందని వైసీపీ భావిస్తోంది. అంతే కాదు జనం మధ్యలో జగన్ ఉంటే రేపటి రోజున ఆయనను అరెస్ట్ చేయాలని చూసినా వచ్చే స్పందన వేరే లెవెల్ లో ఉంటుందని అంటున్నారు. మొత్తానికి చూస్తే జగన్ టూర్ల మీద కూటమి వేసే స్కెచ్ లకు పై ఎత్తు వేయాలని జగన్ వరసబెట్టి జిల్లా టూర్లకు రెడీ కావడమే మంచిదని పార్టీ నేతలు అంటున్నారు. జగన్ సైతం అదే ఆలోచనలో ఉన్నారని చెబుతున్నారు. దీనిని సంబంధించి పార్టీ నిర్వహించే కీలక సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. జగన్ జిల్లా టూర్ల ప్రకటన వస్తే కనుక కూటమి వర్సెస్ వైసీపీ అన్న రాజకీయ యుద్ధం మరింతగా పెరుగుతుందా అన్నది చర్చగా ఉంది.

## మత్స్య సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ ఎన్నిక జరిగేలా చర్యలు తీసుకోండి

**మంత్రి అచ్చెన్నాయుడుకి మత్స్యసంఘం వినతి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారికి 13 ఉమ్మడి జిల్లాల మత్స్య సహకార సంఘ అధ్యక్షులు మరియు ఆఫ్ కాఫ్ డైరెక్టర్లు వినతిపత్రాన్ని విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అందచేశారు. జిల్లా మత్స్య సంఘం అధ్యక్షుడు, ఆఫ్ కాఫ్ డైరెక్టర్ గా పనిచేసిన వ్యక్తులకే అధ్యక్ష పదవికి పోటీ చేయాలని, తక్షణమే ఆఫ్ కాఫ్ నకు అధక్ష్యలు మరియు ఉపాధ్యక్ష్యలను, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘంల చట్టం, 1964 (ఏపీ సి ఎస్ యాక్ట్, 1964) ప్రకారం ఎన్నికలు జరిపించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాగ రమేష్, కొండూరు పాలిశెట్టి , మైలా వసంతరావు , యాటగిరి రాంప్రసాద్, పేరయ్య , నవీన్ , రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో పంచాయతీరాజ్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం


**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ గుర్రం జాషువ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు "స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025" వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 పై పంచాయతీ రాజ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. రేపటి నుంచి ఏఎంఎస్ కేంద్ర బృందాలు గ్రామాలు సందర్శన చేసి స్వచ్ఛతపై సర్వే నిర్వహిస్తుందన్నారు. సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్, హౌస్ హోల్డ్ అసెస్ మెంట్,పబ్లిక్ ప్లేసెస్,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్స్, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ, సిటిజన్ ఫీడ్ బ్యాక్ లపై సర్వే నిర్వహించి గ్రామాలకు ర్యాంకింగ్స్ ఇవ్వడం జరుగు తుందన్నారు. స్వచ్ఛ





సర్వేక్షన్ సర్వే పంచాయతీ రాజ్ సిబ్బందికి 1000 మార్కుల పరీక్ష వంటిదని పేర్కొన్నారు.సర్వేను సమర్ధవంతంగా నిర్వహించడంలో కేంద్ర బృందానికి సహకారాలు అందించి పల్నాడు జిల్లాను ర్యాంకింగ్ లో ముందుంచాలని ఆదేశించారు. రేపటి నుంచి జిల్లాలోని అందరు పంచాయతీ కార్యదర్శులు మరియు డిప్యూటీ ఎం.పీ.డీ.వో లు గ్రామాల్లో ఉండి పారిశుధ్య నిర్వహణ లో పాల్గొన వలసింది గా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నరసరావుపేట డి.ఎల్.డి.ఓ ఎం. వెంకటరెడ్డి, సత్తెనపల్లి డి.ఎల్.డి.ఓ రాజగోపాల్,గురజాల డి.ఎల్.డి.వో గబ్రు నాయక్, నరసరావుపేట డి.ఎల్.పీ.ఓ లక్ష్మణరావు, ఆర్.డబ్ల్యూ.యు.ఎస్, డి.ఈ ఏడుకొండలు. తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత




నూజెండ్ల మేజర్ న్యూస్: మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో సోమ వారం అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వర రావు క్రీడలు విద్యార్థులలో జట్టుగా పనిచేయటం, క్రమశిక్షణ మరియు స్వీయ నియంత్రణ వంటి విలువలను పెంపొందిస్తాయి అన్నారు. ఒలింపిక్ డే విశిష్టతను మరియు ఒలంపిక్ చిహ్నం ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట పట్టణంలో సత్తెనపల్లి రోడ్లోని కోడెల శివప్రసాద్ రావు స్టేడియం నందు స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు చీపురు పట్టి చెత్తను ఉడిచారు స్టేడియం ప్రాంగణంలోని గడ్డిని పిచ్చి మొక్కలను తోలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛభరత్ స్వచ్ఛంద కార్యక్రమాల్లో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలో ప్రతి రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని రాబోయే రోజుల్లో కోడెల స్టేడియంకు పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమలు చేసేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే అంటే ప్రజలకు సేవ చేయడమని అధికారం అనుభవించడం కాదాని విపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న నా ఎజెండా ప్రజల సంక్షేమమే అని అన్నారు. టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో భోజన ప్యాకెట్లు పంపిణీ



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్, తాలూకా సెంటర్ లోని అన్నార్తులకు అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహమ్మద్ జానీ, ముంతాజ్ బేగం వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకి సంఘం నాయకులు పిక్కిలి రత్తయ్య మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడడమే కాకుండా మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి సభ్యులు షేక్ చిన్న షరీఫ్ ,పిల్లుట్ల ఆంజనేయులు పి.శివ, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ప్రాణాలు కోల్పోవడానికి జగన్ రెడ్డి కారకుడు:యాగంటి

### - కూటమి పాలనలో ప్రజలందరూ స్వేచ్ఛగా, భయములేకుండా బతుకుతున్నారు



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యంగా నడిపిస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావుఅన్నారు. బుధవారం స్థానిక యాగంటి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతు గతంలో దుష్ట పరిపాలనతో అరాచక శక్తులను పోషించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు రాష్ట్రంలో సుపరిపాలనను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నాడని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ఓడిపోయిన జగన్ ఎప్పుడు బయటకు వచ్చిన విధ్వంసమే, పొదలిలో అరాచక శక్తులతో విధ్వంసం సృష్టించాడని, అందరూ చూశారని అన్నారు. బెట్టింగ్లో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహాన్ని పెట్టడం చరిత్రలో ఎక్కడా లేదని, ఈ నెపంతో జగన్ ముగ్గురి ప్రాణాలు తీశాడని ఆరోపించారు. జగన్ వాహనం కింద వైసీపీ కార్యకర్త పడి మరణించినా, కారు ఆపకుండా నిర్దాక్షిణ్యంగా వెళ్లిపోయాడని, సకాలంలో వైద్యం అంది ఉంటే ఆ వ్యక్తి బతికేవాడని విమర్శించారు. అంబులెన్స్కు దారివ్వకపోవడం వల్ల మరో యువకుడు ప్రాణాలు కోల్పోయాడని, ఇది జగన్ సంస్కార లేమిని చూపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కారు కింద పడిన విషయం తెలియదని, డబ్బులు పంపానని జగన్ చెప్పడం హాస్యాస్పదమని, డబ్బులతో తప్పును కప్పిపుచ్చలేదని ప్రశ్నించారు. జగన్ లక్ష్యం అరాచక శక్తులతో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించి, సుపరిపాలనను అడ్డుకోవడమేనని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, జగన్ ఎన్ని కుట్రలు పన్నినా అధికారంలోకి రాలేదని హితవు పలికారు. కూటమి కార్యకర్తలు జగన్ బెదిరింపులకు భయపడరని, ప్రజలు అతని కుట్రలను గమనిస్తున్నారని అన్నారు. గతంలో శవ రాజకీయాలతో అధికారం సాధించిన జగన్, ఇప్పుడు మళ్లీ అదే వ్యూహంతో కుట్రలు పన్నుతున్నాడని, కానీ ప్రజలు అతని నీచ రాజకీయాలను తిరస్కరించారని, ఇది అతను గుర్తుపెట్టుకోవాలి అని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి అరాచక రాజకీయాలకు పాల్పడుతూ, ఇప్పుడు సామాన్య ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. కానీ, కూటమి ప్రభుత్వం అందరికీ స్వేచ్ఛాయుతమైన జీవనం అందిస్తోంది. మేము జగన్ లాంటి నియంతృత్వ విధానాలను అవలంబించడం లేదు. అయినప్పటికీ, తనను నియంత్రిస్తున్నారని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో దేశం పార్టీ నాయకులు తిక్క కొండలు, దుర్భాకుల ప్రసాదరావు, గాజుల చిన్న వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన అధికారులకు ఘనంగా సన్మానం




దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .ప్రభుత్వపరిధిలోని వివిధ శాఖ లలో పనిచేసే అధికారులకు బదిలీలు తప్పవని ,వ్యవసాయ శాఖలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారులను మంగళవారం ఘనంగా సన్మానించారు. దుగ్గిరాల మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన పి .శిరీష, బదిలీపై వెళ్లిన. ఏ .ఈ. ఓ . ఏ. రమేష్ బాబులకు. జరిగిన అభినందన సభలో.వి ఏ ఏ, వి ఏ ఓ లు ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల మహంకాళి అమ్మవారి దేవస్థానం సమీపంలోనీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశమునకు దుగ్గిరాల మండలంనకు ఏవో గా బదిలీపై వచ్చిన ఆర్. విజయబాబు అధ్యక్షత వహించగా బదిలీపై వెళ్లిన శిరీష , రమేష్ బాబులు పాల్గొన్నారు. సభలో . ఏడీఏ ఎన్ ఉషారాణి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు ,మందులు అందజేస్తూ ,అధిక దిగుబడులు సాధించే దిశగా సలహాలు ,సూచనలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు .రైతాంగమునకు ప్రవేశపెడుతున్న వివిధ పథకాల గురించి రైతులకు తెలియపరచాలని కోరారు .ఏవో విజయబాబు మాట్లాడుతూ అన్నదాత ,సుఖీభవ పథకం ,ఈకేవైసీలు గురించి రైతులకు గ్రామస్థాయిలో వ్యవసాయ సిబ్బంది తెలియ చేయాలన్నారు. బదిలీపై వెళ్లిన ఏవో శిరీష, రమేష్ బాబులను మండల పరిధిలో వి ఏ ఏ, వి ఏ ఓ లు ఘనంగా సన్మానించి సత్కరించారు .సన్మానం పొందిన వ్యవసాయ అధికారి శిరీష మాట్లాడుతూ మండలంలో గత ఆరు సంవత్సరాల పాటు పని చేశానని, రైతులు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించినట్లు తెలిపారు .సభలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ నాయకులు. తదితరులు మాట్లాడగా వ్యవసాయ సిబ్బంది, బంధువులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

## మద్యం దుకాణాలు ఇన్స్పెక్షన్ మరియు క్యూ.ఆర్. సర్వే గురించి ప్రచారం





ఈపురు మేజర్ న్యూస్ : మంగళవారం ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో రొంపిచర్ల మండలం ఆరెపల్లి గ్రామం లోని శ్రీలక్ష్మి వైన్స్ మరియు ఈపూరు మండలం ఈపూరు లోని జనతా వైన్స్ లను ఆకస్మికంగా ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అలాగే ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యూ.ఆర్. సర్వే గురించి మద్యం దుకాణాలు వద్ద ప్రచారం చేయడంతో పాటు మద్యం కొనుగోలుదారులకు, మద్యం వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈపూర్ సర్కిల్ పరిధిలో వున్న ప్రతి మద్యం దుకాణం వద్ద క్యూ.ఆర్. సర్వే అందుబాటులో ఉంచడం జరిగింది. సదరు క్యూ.ఆర్. ను మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి సదరు మద్యం దుకాణం సిబ్బంది మీద, మద్యం నాణ్యత మీద, మద్యం ధర మొదలగు విషయాల మీద తమ అభిప్రాయం తెలుపవొచ్చు. ఈ సదుపాయాన్ని ప్రతి మద్యం కొనుగోలుదారు వినియోగించుకోనే అవకాశం వున్నది. ఈ సందర్భంగామద్యం అమ్మకాల ఎం.ఆర్.పి ధరలను ఆకస్మికంగా డెకాయ్ ఆపరేషన్ లు చేయడం ద్వారా నిర్ధారణ చేసుకోవడం జరిగింది. అలాగే ఈరోజు ఉదయం మద్యం దుకాణాలు తెరుచు సమయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రతి రోజు మద్యం దుకాణాలు మీద నిఘా ఉంచి సమయపాలన పక్కాగా అమలయ్యేలా చూడడం జరుగుతుంది. ఈసందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం దుకాణదారులు మద్యం దుకాణాలులో ప్రభుత్వ నిబంధనలను తప్పక అనుసరించాలని , లేని యడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే బహిరంగంగా పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరము అని, కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని , ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కలిగివుండాలని తెలిపారు.

### అందరికీ అందుబాటులో

# ఉచిత వైద్యం అదే మా లక్ష్యం

## -డాక్టర్ జి ప్రవీణ



**పెదకాకాని మేజర్ న్యూస్:** వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలందరికీ వైద్యం అందించడమే మా లక్ష్యం అని వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి ప్రవీణ ఎంబిబిఎస్ పేర్కొన్నారు గుంటూరు అర్బన్ చేబ్రోలు పిట్టని వారి పాలెం జాగర్లమూడి చుండూరులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా పనిచేసి బదిలీపై వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన డాక్టర్ జి ప్రవీణ ఎన్ డి పి సూర్యతో మంగళవారం ముఖాముఖిగా మాట్లాడారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏడు గ్రామాలు ఉన్నాయని అందులో సుమారు సుమారు 31 వేల మంది జనాభా ఉన్నారని వారందరికీ ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు 6 పడకల వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు క్వాలిఫైడ్ వైద్యులు అందుబాటులో ఉంటారని ప్రతిరోజు 50 నుంచి 60 మంది ఓపీలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయని పేర్కొన్నారు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నెలలో రెండుసార్లు ప్రతి గ్రామానికి సంచార చికిత్స పథకం ద్వారా 104 వాహనంలో అన్ని రకాల వైద్య సదుపాయాలతో స్థానిక గ్రామాల్లో పర్యటించి వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు ఆసుపత్రి పరిధిలో 10 మంది ఏఎన్ఎంలు 24 మంది ఆశా వర్కర్లు ఆరు గురు ఎం ఎల్ హెచ్ పి లు పనిచేస్తున్నారని వారు నిత్యం గ్రామాల్లో ఉండి స్థానిక ప్రజల ఆరోగ్య స్థితిగతులు పరిశీలిస్తూ అవసరమైన ప్రాథమిక వైద్యం అందిస్తూ ఉంటారని మెరుగైన వైద్యం అవసరమైన వారిని ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును మెచ్చి గతంలో సెంట్రల్ గవర్నమెంట్ నేషనల్ క్వాలిటీ సర్టిఫికెట్ మంజూరు చేసి ఉన్నదని దానిని స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని వైద్య సేవలు విస్తరించడానికి కృషి చేస్తామని ఆమె అన్నారు

### ఆర్.వి.ఆర్ లో జాతీయ స్థాయి

# ఏ.ఐ హ్యాకథాన్ పోటీలు

- **ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు నాయుడు**
- **ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర డి.జీ.పీ**

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** నేటి ఆధునిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రాధాన్యత పెరుగుతుంది. పోలీసింగ్, ప్రజా సేవలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలను అన్వేషించడమే లక్ష్యంగా ఏ.పి పోలీస్ శాఖ అడుగులేస్తోంది. ఈ నెల 27,28,29 తేదీలలో "జాతీయ స్థాయి ఏ.ఐ హ్యాకథాన్" కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఏ.ఐ హ్యాకథాన్ కార్యక్రమానికి ఆర్.వి.ఆర్ & జె.సి.ఇంజనీరింగ్ కళాశాల వేదికగా నిలుస్తోంది. ముఖ్యంగా అధికారిక హోస్టింగ్ పార్టనర్ గా వ్యవహరిస్తోంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడం కోసం పోలీస్ శాఖ అధికారులు, ఐ.టి రంగ నిపుణులతో సమన్వయం చేసుకొంటూ ఆర్.వి.ఆర్ & జె.సి.ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల నుండి ఏర్పాట్లను చురుకుగా నిర్వహిస్తున్నారు. ఈ ఏ.ఐ హ్యాకథాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి.ఇంజనీరింగ్ కళాశాలను రాష్ట్ర డి.జీ.పి హరీష్ కుమార్ గుప్తా సందర్శించారు.



ఈ సందర్భంగా ఆయన కార్యక్రమ ఏర్పాట్ల పై పోలిస్ అధికారులతో, ఐ టి రంగ నిపుణులతో, కళాశాల సిబ్బందితో సమీక్షించి, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేసారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించాలి




**గుంటూరు, మేజర్ న్యూస్:** రైతులు భూసార పరీక్షల ననుసరించి ఎరువులను వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి కిషోర్ సూచించారు. గుంటూరు రూరల్ మండలం చిన్నపలకలూరు, మల్లవరం(గొర్లవారిపాలెం) గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పొగాకు రైతులకు సహకారం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు నిర్ణయంతీసుకున్నారని చెప్పారు. చుట్టుగుంట సెంటర్ లోని సీడబ్ల్యూసీ గోదాము మరియు పెదకాకాని సీడబ్ల్యూసీ గోదాము వద్ద ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. పొగాకు అమ్మేందుకు రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. తేమ 20 శాతానికి మించకుండా చూసుకోవాలి అని రైతులకు వివరించటం జరిగింది. తొలకరి వర్షాలు ప్రారంభమయ్యాయి కనుక ప్రత్తి మరియు మిర్చి విత్తనాలు కొనేందుకు సిద్ధమవుతున్న రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. రైతులు విత్తన ఎంపిక ప్రధానమని, నాణ్యమైన విత్తనాలతోనే చీడ పీడలు ఆశించకుండా అధిక లాభాలు సాధ్యమని తెలి పారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఎరువులు, విత్తనాలు అమ్ముతున్నట్లు రైతులు దృష్టికి వస్తే వెంటనే వ్యవసాయాధికి తెలియజేయాలి. అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని చెప్పారు. ప్రధానంగా విత్తన ఎంపిక, కొనుగోలు సమయంలో రైతులు కింద తెలిపిన సూచనలు తప్పకుండా పాటించాలని తెలిపారు.

1) లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి.

2)రసీదు తీసుకోవాలి, రసీదు మీద ప్యాకెట్, ల్యాబ్ నంబర్ ఉన్నదీ, లేనిదీ చూసుకోవాలి.

3) పొలంలో విత్తనాలు వేసిన నాటి నుంచి పంట ఇంటికి వచ్చే వరకు విత్తనాలకు సంబంధించిన రశీదులు దగ్గర ఉంచుకోవాలి. రైతుకు ఏదైనా నష్టం జరిగితే అవి ఉపయోగపడతాయి అని, లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయరాదు. తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎ.అమూల్య, వి. ఏ .ఏ నున్న నిహారిక, చిన్నపలకలూరు మరియు మల్లవరం(గొర్లవారిపాలెం) పంచాయతీ సెక్రటరీ ,గ్రామాల రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.



### పత్తి పంటపై

# రైతులకు అవగాహన

## - ప్రధాన శాస్త్రవేత్త నగేష్

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిణి కే. రామమ్మ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యం. నగేష్, ప్రధాన శాస్త్రవేత్త ఏరువాక కేంద్రం పల్నాడు, జిల్లా ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్తి పంటలో వేసిన 30 రోజులు మరియు 60 రోజుల కాలంలో మోనోక్రోటోఫోస్ మరియు నీటిని 1:4 లేదా కాన్ఫిడార్ మరియు నీటిని 1:20 శాతం ద్రావణాన్ని కలుపుకొని మొక్క యొక్క కాండం కింద నాలుగు అంగుళాల లో కాండం పాత పూసినట్లయితే 90 రోజుల వరకు పత్తి పంటపై రసం పిలిచే పురుగుల యొక్క ఉధృతిని అరికట్టవచ్చని తెలిపారు అవివేద విధంగా వివిధ పంట లేక యాజమాన్యాన్ని రైతులకు వివరించి రైతులు యొక్క సందేహాలను నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి రామారావు,చి. హెచ్. నరసింహా రావు, గుదే వెంకటేశ్వర్లు ,గుదే శ్రీనివాసరావు, పుసులూరి రామయ్య, షేక్. అబ్దుల్లా, పసుపులేటి పూర్ణయ్య,ఏ ఈ ఓ వంశి, మాచవరం వ్యవసాయ సహాయకులు జి. దివ్య రాణి, యం. నర్సయ్య , గ్రామ రైతుల హాజరయ్యారు.

### ఆశా కార్యకర్తల పోస్టులకు

# దరఖాస్తు చేసుకోండి

## - డాక్టర్ ప్రసాద్



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో నాలుగు ఆశా కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రసాద్ మంగళవారం తెలిపారు మాచవరం మండలంలో ఆకు రాజు పల్లి (కొత్తపాలెం) 2. మాచవరం 1 చెన్నై పాలెం 1 గ్రామాల్లో ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులకు ఈనెల 28వ తేదీ కల్లా మీ గ్రామాల్లోని గ్రామవార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మహిళ పదో తరగతి పాస్ అయి ఉండాలని 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని స్థానికురాలై ఉండాలన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రసాద్ సూచించారు .

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన సమాచార శాఖ డీడీ

**విశాఖపట్టణం, నేటి దినపత్రిక సూర్య, జూన్ 24 :** సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్టణం కార్యాలయ ఉప సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన కె. సదారావు మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా తన ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, అక్రిడిటేషన్ల వ్యవహారాలు, ఇతర అంశాల్లో అనుసరించాల్సిన విధానాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమన్వయంతో వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో పని చేసుకోవాలని సూచించారు.





# విద్యార్థులను అభినందించిన హెచ్ఎం ఎస్. శోభా దేవి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని దుగ్గిరాల బాలి కోన్నత పాఠశాలలో ఈ ఏడాది అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు నులు ట్రిబుల్ ఐటీ లో సీట్లు పొందిన నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి. మంగళవారం పాఠశాలలో విద్యార్థు నులను అభినందించి సత్కరించారు. బాలికల పాఠశాలలో విద్యనభ్యసించిన చలవాది ప్రగతి 573 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలవడమే గాక ట్రిబుల్ ఐటీ ఇడుపులపాయలో సీటు సాధించడం జరిగిందన్నారు .కోడూరు మణి కీర్తన ఒంగోలులో ట్రిబుల్ ఐటీ సీటు పొందిన నేపథ్యంలో ఇరువురు విద్యార్థు నులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి ఆధ్వర్యంలో అభినందించి సత్కరించారు. ట్రిబుల్ ఐటీ లో సీటు పొందిన ఇరువురి విద్యార్థు నులు మాట్లాడుతూ ఈ ఏడాది లోస్కూల్ ఫస్ట్ తో పాటు మండల ఫస్ట్ సాధించే దిశగా కృషి చేయాలని తోటి విద్యార్థు నులకు సూచించారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయుల బృందం మన ఎదుగుదలకు ఎంతగానో కృషి చేస్తున్నారని ,ఉపాధ్యాయుల సలహాలు తీసుకుంటూ మండల టాపర్ తో పాటు మరిన్ని ట్రిబుల్ ఐటీ సీట్లు పొందే దిశగా మీరంతా కష్టపడాలంటూ విద్యార్థు నులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థు నులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డులలో కాటూరి శిల్పశాలకు స్థానం



**తెనాలి, మేజర్ న్యూస్ :** కాటూరి ఆర్ట్ గ్యాలరీ ను తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ మంగళవారం సందర్శించారు. ఇటీవల అమరావతి పునః ప్రారంభోత్సవం సందర్భంగా తెనాలి కాటూరి ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు కాటూరి వెంకటేశ్వరరావు, రవి చంద్ర లు అమరావతి అక్షరాలతో కూడిన భారీ పెడెస్టల్‌ను ఐరన్ స్క్రాప్‌తో రూపొందించి అమరావతిలో ప్రదర్శించారు. ఈ శిల్పం ఆ రోజున ప్రత్యేక ఆకర్షణగా నిలచి ప్రజలను, అమరావతి వాసులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ విగ్రహాన్ని వివిధ రికార్డుల వారికి పంపగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు తమ రికార్డుల్లో స్థానం కల్పించినట్టు నిర్వాహకులు వెల్లడించారు. సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి కొరియర్ ద్వారా అందగా, ఇవి ఈ రోజు సబ్ కలెక్టర్ సంజనా సింహ చేతుల మీదుగా కళా రత్న కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర లు అందుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు అమెరికన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలు కూడా ఈ శిల్పానికి తమ రికార్డుల్లో స్థానం కల్పించినట్ల , త్వరలో ఆయా సంస్థల నుంచి సర్టిఫికెట్లు అందనున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ అమరావతి పునః ప్రారంభోత్సవం రోజున ప్రదర్శించిన ఈశిల్పం ప్రత్యేక ఆకర్షణగా నిలవడం అభినందనీయమన్నారు. ఇదే శిల్పం ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన సందర్భంగా జిల్లా యాడ్మినిస్ట్రేషన్ తరఫున అభినందనలు తెలిపారు. కాటూరి ఆర్ట్ గ్యాలరీలో వివిధ మెటల్స్‌తో తయారైన శిల్పాలు, ఆధునిక 3డి టెక్నాలజీని ఉపయోగించి రూపొందించిన విగ్రహాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. ఇంత అద్భుతమైన ఆర్ట్ గ్యాలరీ తెనాలిలో ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఆర్ట్ గ్యాలరీ యువతలో ఆర్ట్‌పై ఆసక్తిని పెంచడమే కాకుండా, ఆర్ట్‌ను కెరీర్‌గా ఎంచుకునే వారికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. గ్యాలరీ నిర్వాహకులు, శిల్పకారులను ఆమెకొనియాడారు. ఈసందర్భంగా, కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర లు సబ్ కలెక్టర్ సంజనా సింహ ను ఘనంగా సత్కరించారు.

## మండలంలో ట్రిబుల్ ఐటికి

# నలుగురి విద్యార్థినులు ఎంపిక ఎంఈఓ శ్రీధర్



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం నుండి ట్రిబుల్ ఐటీ కి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తెలిపారు మోర్జంపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి సాక్షిత రెడ్డి(నూజివీడు) మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి బద్ది శెట్టి గంగా హర్షిత ,(నూజివీడు)షేక్ షాజియా(శ్రీకాకుళం) వేమవరం హై స్కూల్ నుండి జి ప్రణతి(నూజివీడు) ఎంపికయ్యారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు వ్యక్తం చేశారు ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో ఈ నలుగురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.



## పేద యువతికి లాప్ టాప్ ను

# అందించిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పాముల వీర్ల అంకయ్య కుమార్తె పాముల ఉదయ మేరీ విద్యాభ్యాసానికి అవసరమైన ల్యాప్టాప్ ను మంగళవారం గుంటూరులోని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆఫీసులో ఉదయమేరి కుటుంబ సభ్యులు, గ్రామ నాయకుల సమక్షంలో బహుకరించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ఉదయ మేరీ కి యరపతినేని శ్రీనివాసరావు సూచించారు.

## ప్రజల పక్షాన

# ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుంది

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వర ప్రసాద్ రావు**



**రెంటచింతల, మేజర్ న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా ఎల్లప్పుడు పోరాడుతూనే ఉంటుంది సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు సోమవారం రెంటచింతలలోని సిపిఐ కార్యాలయంలో 16వ మహాసభకు మండల కార్యదర్శి కే రంగనాయకులు అధ్యక్షత వహించారు మారుతి వరప్రసాద్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను తిప్పి కొడుతూనే ఉంటుందన్నారు పౌరుల ప్రాథమిక హక్కులను హరించేలా సంఘ్ పరివార్ శక్తులు పనిచేస్తున్నాయన్నారు రేషన్ను కచ్చితంగా 15 రోజులు పంపిణీ చేయాలనీ అర్హులైన పేదలకు పెన్షన్లు అందించాలని నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని మండలాన్నికో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ 100 సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను వివరించారు జూలై లో జిల్లా మహా సభలు నిర్వహిస్తామన్నారు కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రాము కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి . మిద్దెపోగు బాబురావు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనారు.

# పేదలకు ఇళ్ళు కట్టిస్తామని మోసం చేసిన కేసులో నిందితుడు అరెస్టు




**తెనాలి, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ పాలనలో పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా తెనాలి నియోజకవర్గంలో పట్టాలు పొందిన పేదలకు ఇళ్లు కట్టిస్తానని మోసం చేసిన కేసులో నిందితుడిని తెనాలి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెనాలి మండలంలోని పెదరావూరు, బుర్రిపాలెం, నేలపాడు గ్రామాలలో పలువురికి స్థలాలను మంజూరు చేసి, అప్పటి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పట్టాలు అందజేశారు. లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా రూ. 1.80 లక్షలు మంజూరు చేశారు. ఆ క్రమంలో ఎస్‌జీ బిల్డింగ్ వర్క్స్ పేరిట పట్టణ మారిస్‌పేట 24వ వార్డు శాంతినగర్‌కి చెందిన కాంట్రాక్టర్ కమ్ ఏజెంట్ ఎం. పున్నారావు తాను తక్కువ ఖర్చులో సకాలంలో ఇళ్లు కట్టిస్తానని సుమారు 175 మంది లబ్దిదారులను నమ్మించి వారి వద్ద నుండి అటు ప్రభుత్వం నుండి వచ్చిన నగదు, మరో వైపు లబ్దిదారుల సొంత నగాదును తీసుకుని కేవలం కొద్దిపాటి పనులు మాత్రమే చేసి లబ్దిదారులను ఇన్నాళ్లు ఇబ్బందులకు గురి చేస్తూ వచ్చాడు. బాధితులు పోలీసులను ఆశ్రయించగా రూరల్ పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ మూడు కేసుల్లో ఇప్పటి వరకు 58 మంది బాధితులను విచారించి పున్నారావును మంగళవారం అరెస్ట్ చేశామని, ఇలానే పేదలను మోసం చేసిన మరో ఏడుగురు కాంట్రాక్టర్లపై త్వరలో చర్యలు తీసుకోనున్నట్టు రూరల్ ఎస్ఐ కె. ఆనంద్ తెలిపారు. ఈ మేరకు ఆయన అరెస్ట్ వివరాలను వెల్లడించారు.

# పేకాట శిబిరంపై పోలీసు దాడులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పేకాట శిబిరంపై తెనాలి త్రీ టౌన్ పోలీసులు మంగళవారం దాడి చేశారు. సిఐ ఎస్ రమేష్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులో పేకాడుతున్న సమాచారంతో దాడి చేశారు. 11 మంది జూదరులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 23,300 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



### ఈమని, పేరుగలపూడి గ్రామాల్లో

## పొలం పిలుస్తుంది

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** మండల దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని, పేరుగలపూడి గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఆర్ .విజయబాబు ఆధ్వర్యంలో పోలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండలఅధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సాయి చైతన్య పాల్గొనగా, విజయబాబు మాట్లాడుతూ కౌ లు రైతు కార్డులపై అవగాహన మరియు సూక్ష్మ దాతు లోప. సవరణలపై అవగాహన కల్పించారు .ప్రధానమంత్రి ఫసక్ బీమా యోజన పథకం ద్వారా రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియంను ఎకరాకు 800 రూపాయలు చొప్పున చెల్లించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు.వి. ఏ.ఏ.లు కె .రఫీ, కే .ప్రియాంక ,డి .వంశీ, తదితరులు పాల్గొన్నారు.

### చుండూరు దంపతులకు

## ఘనంగా సన్మానం



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వర రావు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం చుండూరు దంపతులను పలువురు అభినందించి ఆశీర్వదించారు. చుండూరు ఉమామహేశ్వర రావు దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, నిండు నూరేళ్లు జీవించాలంటూ పాల్గొన్న పలువురు ఘనంగా ఆశీర్వదించి సన్మానించి అభినందించిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ,తదితరులు పాల్గొన్నారు..

## మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం : కలెక్టర్

**బాపట్ల, నేటి దినపత్రిక సూర్య, జూన్ 24 :** చేపల వేటకు ఆటంకంగా ఉన్న ఈపురుపాలెం కాల్వలో అడ్డురాళ్లను తక్షణమే తొలగిస్తామని, మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కాల్వను పూడ్చడానికి వేసిన రాళ్ళను తొలగించాలంటూ చేపల వేట నిలిపివేసి ఆందోళన నిర్వహిస్తున్న 9 గ్రామాలలోని మత్స్యకార ప్రతినిధులను కలెక్టర్ పిలిపించి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆ గ్రామాలలోని మత్స్యకారుల సమస్యలపై స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం ఆయన సుదీర్ఘంగా చర్చించారు. తదుపరి మత్స్యకారుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈపురుపాలెం కాల్వ సముద్రంలోకి కలిసే చోట చేపల వేట నిషేధం ప్రకటించకముందు ఎలా ఉందో ప్రస్తుతం నీటి ప్రవాహం సాగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రకటించారు. 2,500 బోట్లపై 20 వేల కుటుంబాలు ఆధారపడి చేపల వేటతో జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కాల్వ దారిని మళ్లించడానికి ఒక వ్యక్తి 500 టన్నుల ఇసుకను తొవ్వారని చెప్పారు. దీంతో పడవల రాకపోకలు నిలిచిపోయాయన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
మీ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

### పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై

# అనుమానాలను నివృత్తి చేయాలి

### • ముఖ్యమంత్రి చంద్రబాబు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది." అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు.ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ, విరాళాలకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

## ధాన్యం బకాయిలు తక్షణమే చెల్లించాలి

### - వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డా.చింతలపూడి అశోక్ కుమార్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్, జూన్24 :** రైతులు అమ్మినటువంటి ధాన్యానికి ప్రభుత్వం ఇప్పటివరకు రూపాయి కూడా చెల్లించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మే 9 నుంచి ధాన్యం బకాయిలు చెల్లింపులు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు రబీ రైతులకు ఇంకా కొన్ని కోట్ల రూపాయలు వరకు ధాన్యం డబ్బులు చెల్లించాల్సి ఉంది రబీ ధాన్యాన్ని అమ్మిన కూటమి ప్రభుత్వం సొమ్ము చెల్లించకపోవడంతో రైతులు రోడ్డున పడ్డారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లు వద్ద రైతులు వినతి పత్రాలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకోవట్లేదని రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. రబీ పంట డబ్బులు తక్షణం చెల్లించకపోతే రైతులు ఖరీఫ్ సాగు చేయడం కష్టమని రైతులు విసిగి క్రాప్ హాలిడే ప్రకటిస్తే ఆహార సంక్షోభ వస్తుందని డాక్టర్ అశోక్ కుమార్ అన్నారు. తక్షణం రైతులకు చెల్లించవలసినటువంటి బకాయిలను ప్రభుత్వం చెల్లించి ఇచ్చినటువంటి మాట ప్రకారం 48 గంటల కావస్తున్న ఇప్పటివరకు రైతులకు డబ్బు వేయకపోవడం దురదృష్టమని తక్షిణం రైతులకు రబీ పంటకు సంబంధించినటువంటి డబ్బులు తమ ఖాతాలో జమ చేయాలని కోరారు రైతులు సాగు చేసుకోవడానికి అందించవలసినటువంటి ప్రభుత్వ ప్రోత్సాహం సాగు సాయం కూడా రైతులకు ప్రభుత్వం అందించట్లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా దళారీ వ్యవస్థను రద్దుచేసి ఆర్.బి.కెల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు మేలు చేసినటువంటి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణం రైతుల సమస్యను పరిష్కారం చేసి కొనుగోలు చేసినటువంటి ధాన్యానికి వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.

## జూలై 5 న మెగా లోక్ అదాలత్

### • రాజీమార్గమే రాజ మార్గం
### • న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి పిలుపు





**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** రాజీ మార్గమే రాజ మార్గమని కక్షిదారులు ఈ విషయాన్ని గమనించి జులై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్ జయప్రదం చేయాలని సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్) వి.విజయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో పోలీసు అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విలువైన సమయం ధనాన్ని వృధా చేసుకోకుండా కక్షిదారులు రాజీపడాలని సూచించారు. రాజీపడే సెక్షన్లు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న కేసులు పరిష్కారం అయ్యే విధంగా పోలీస్ అధికారులు చూడాలి న్యాయమూర్తి వారికీ సూచించారు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తులు, పోలీస్ అధికారులతో గుంటూరు జిల్లా 2వ అదనపు న్యాయమూర్తి నాగరాజు, జిల్లా న్యాయసేవాధికార కమిటీ కార్యదర్శి , సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జియాఉద్దీన్ లు ఆన్ లైన్ ద్వారా అదాలత్ పై సమీక్షించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తౌషిద్ హుస్సేన్,1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.ప్రియదర్శిని, 2వ అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జె.సుజన్ కుమార్ లు మరియు ఆయా పోలీసు స్టేషన్ల సీఐ, ఎస్ ఐ, కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చరీలో ఎస్ఆర్ఎం షణ్ముఖ వరల్డ్ రికార్డ్స్

### ఆసియన్ ఆర్చరీలో మూడు సిల్వర్ మెడల్స్




**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థిని బుద్దె పుణ్ముఖ నాగసాయి వరల్డ్ ఆర్చరీ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రెండు వరల్డ్ రికార్డ్లను కైవసం చేసుకుంది. వరుసగా మూడు వేర్వేరు విభాగాల్లో అంతర్జాతీయ స్థాయి ఆర్చరీ మహిళా క్రీడాకారులతో పోటీపడి మూడు సిల్వర్ మెడల్స్ దక్కించుకుంది. మంగళవారం ఉదయం యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశి, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీపతిలు వివరాలను వెల్లడించారు. సింగపూర్ లో ఇటీవల అండర్ -21 ఉమెన్స్ అసియన్ ఆర్చేరీ చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న జాతీయస్థాయి ఆర్చరీ క్రీడాకారిణి షణ్ముఖ నాగసాయి వర్సిటీ తరపున పోటీలకు హాజరయ్యారు. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ స్టైయిల్, కాంపౌండ్ మిక్స్, కాంపౌండ్ ఉమెన్ టీమ్ విభాగాల్లో షణ్ముఖ వరుసగా మూడు సిల్వర్ మెడల్స్ ను కైవసం చేసుకుంది. అంతేకాకుండా అండర్- 21 ఉమెన్ టీమ్, మిక్స్ టీమ్ విభాగాల్లో గతంలో నమోదైన స్కోర్ ను అధిగమించి రెండు వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. ఉమెన్ ఆర్చరీ టీమ్ గతంలో ఉన్న 2076 స్కోర్ ను అధిగమించి 2101 స్కోర్ను షణ్ముఖ నమోదు చేసింది. అదేవిధంగా మిక్స్ ఆర్చరీలో గతంలో ఉన్న 1419 స్కోరు ను అధిగమించి 1420 స్కోరు నమోదు చేయడం విశేషమని ఎస్ఆర్ ఎం స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీపతి పేర్కొన్నారు.

## పేద గుండెకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ

### లబ్ధిదారులకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పేద గుండెకు ఏ కష్టం రాకుండా అండగా నిలిచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 23 లక్షలు, ఎల్ఓసీ కింద రూ.26 లక్షలు చెక్కులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నసీర్ చెక్కులను స్వయంగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.2 కోట్లకుపైగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో నిరుపేదలు అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. వారు తమ కార్యాలయంలో సంప్రదించిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయిస్తున్నామని వెల్లడించారు. అనారోగ్యంతో పుట్టెడు కష్టంలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫాండ్ ద్వారా అండగా నిలవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రానికి తలమానికంగా ఉన్న జీజీహెచ్ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, శంకూరి శ్రీనివాస్, జాగలముడి శ్రీనివాస్, సలీం, హాఫీజ్, కొండే దుర్గాప్రసాద్, పటాన్ జమీర్, గుడిపల్లి వాణి, వంగర ఏడుకొండలు, చల్ల ఆంజనేయ ప్రసాద్, చిన్న బుజ్జి, రబ్బాని, హుస్సేన్, అన్వర్, వెంకటేశ్వర్లు, మల్లంపూడి శ్రీనివాస్, జ్యోతుల జస్వంత్,వీర్ల గురవయ్య, ఎర్రగోపు నాగేశ్వరావు, పులిగడ్డ నాగేశ్వరరావు, త్రిపుర, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై అనుమానాలను నివృత్తి చేయాలి : ముఖ్యమంత్రి చంద్రబాబు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది." అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండటం చూసి జగన్ ఓర్వ లేని జగన్ : గాదె




**గుంటూరు, మేజర్ న్యూస్ :** మంగళవారం అమరావతి రోడ్డులో ఉన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం పూర్తయిందని, ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యాచరణ కోసం నిన్న కూటమి ప్రభుత్వంలో ఉన్న శాసనసభ్యులు ,పార్లమెంటు సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, గత సంవత్సర కాలంలో ఒకవైపు రాజధాని అభివృద్ధి తో పాటు, రాష్ట్రంలో రోడ్లు వేయడంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కానీ నిన్న ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గారు "X" వేదికగా కొన్ని ప్రశ్నలు సంధించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. "X" వేదికగా ఆయన పర్యటనకు ఆంక్షలు విధించడం ఏంటని జగన్ రెడ్డి ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని, చంద్రబాబు నాయుడు మరి పవన్ కళ్యాణ్ పర్యటనలకు ఎటువంటి ఆంక్షలు మేము పెట్టలేదని చెప్పడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. జగన్ రెడ్డి అంతకుముందు ఇంట్లో కూర్చుని పబ్జి ఆడుకునే వాడని అందరు చెప్తుంటే సాధారణంగా రాజకీయాల్లో విమర్శలు ఉంటాయని, అదేవిధంగా విమర్శ చేస్తున్నారేమో అనుకొని తాము కూడా భావించామని, కానీ చంద్రబాబు నాయుడు, మరి పవన్ కళ్యాణ్ పర్యటనలకు ఎటువంటి ఆంక్షలు విధించలేదు అని చెప్పడం చూస్తుంటే నిజంగానే జగన్ రెడ్డి కి ఎటువంటి అవగాహన లేదని అర్థమవుతుందని తెలుస్తుందని అన్నారు. గతంలో పవన్ కళ్యాణ్ వైజాగ్ పర్యటనలో బలవంతంగా పవన్ కళ్యాణ్‌ని కారులో కూర్చొమని అప్పుడున్న ఎస్పీ చేత చెప్పించిన విధానం రాష్ట్ర ప్రజలందరూ చూశారని, అలాగే నావిటల్ హెటల్లో పవన్ కళ్యాణ్ ని బంధించి అక్కడ నుంచి ఆయన జనవాణి కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకొని సుమారు మూడు వేల మంది పోలీసుల్ని కాపలా పెట్టిన విషయం జగన్ రెడ్డి మర్చిపోయారా, అలాగే చంద్రబాబునాయుడు గోదావరి జిల్లాల పర్యటనలో ఆయన అడ్డుకున్న విషయం గుర్తులేదా అని ఇవన్నీ ఆన్సర్లు విధించడం కాదా అని ప్రశ్నించారు. ఈ పరిణామాలు అన్ని చూస్తుంటే గతంలో వారు చెప్పిన విధంగానే పరిపాలన మీద దృష్టి పెట్టకుండా ఇంట్లో కూర్చుని పబ్జి ఆడుకుంటా ఉన్న మాట నిజమేనని అర్థమవుతుందని అన్నారు. ఒక పక్కన కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుంటే రాష్ట్రంలో ఏదో ఒక అశాంతి సృష్టించే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఈమధ్య ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనకు రైతుల పరామర్శ పేరుతో వెళ్లి అక్కడ ఉన్న రౌడీ మొక్కలతో గంజాయి బ్యాచ్ తో కలిసి ఉన్న పంటను కూడా నాశనం చేశారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన సత్తెనపల్లి పర్యటనలో కూడా ముగ్గురు చావుకి జగన్ రెడ్డి కారణమయ్యారని అందులో ఒకరు ఏటుకూరు బైపాస్ వద్ద, ఇంకొకరు సత్తెనపల్లిలో, మరొకరు జగన్ రెడ్డి పర్యటన వల్ల జరిగిన ట్రాఫిక్ జామ్ తప్పించుకోవడానికి పక్కన సందులో గుండా వెళ్తే ఆక్సిడెంట్ పాలయ్యారు. వారిని ఆసుపత్రి తీసుకుని వెళ్దామని ప్రయత్నించే లోగా జగన్ రెడ్డి పర్యటన వల్ల ట్రాఫిక్ జామయ్యి సరైన సమయానికి ఆసుపత్రికి తీసుకొని వెళ్లలేకపోవడం వల్ల ఆ యువకుడు మరణించారని అన్నారు. అలాగే చనిపోయిన వ్యక్తిని పరామర్శించడానికి వెళ్తూ పూలదండలేసుకుంటూ, పూలు చల్లించుకుంటూ వెళ్లిన ఘనత జగన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో నిత్యం అశాంతిని సృష్టిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, ప్రజల మనశ్శాంతిని దూరం చేయాలనే జగన్ రెడ్డి భావిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎన్నడూ లేని విధంగా ధాన్యాన్ని కొన్న 24 గంటలలోనే డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యే విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని, అలాగే పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ వ్యవస్థలు అనేక సంస్కరణలు చేసి 29వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని రెండవ స్థానాన్ని తీసుకొచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ ది అని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి విషయం మీద సమీక్ష నిర్వహించి రాష్ట్రాన్ని మరియు రాష్ట్రంలో ఉన్న రాజధానిని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈ విషయాన్ని గమనించి కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, కార్పొరేటర్ యర్రం శెట్టి పద్మావతి, మధులాల్, కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దాదాపు 42 అంశాలతో అజెండాను రూపొందించారు. వాటిని కేబినెట్ ఆమోదించింది. ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా అన్నా క్యాంటీన్ల నిర్వాహణపై సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు భారీ శుభవార్త అందించారు. ఇప్పటి వరకు నగరాలు పట్టణాలు, జిల్లా కేంద్రాలకే పరిమితం అయిన అన్న క్యాంటీన్లను త్వరలోనే అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సీఎం.. మంత్రివర్గ సమావేశంలో తెలిపారు. అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దాతల నుంచి విరాళాలు, వాటి నిర్వహణకు ప్రత్యేక కమిటీ ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్న క్యాంటీన్లు పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక సంక్షేమ కార్యక్రమం. ఈ క్యాంటీన్లు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నేతృత్వంలోని ప్రభుత్వం 2014-19 లో ప్రారంభించింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పూర్తిగా నిర్వీర్యం చేసింది. అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను తెరిచి పేద ప్రజలకు ఆకలిని తీరుస్తున్న సంగతి తెలిసిందే.

# పల్నాడు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు



**పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన మరియు నేర నియంత్రణ కోసం జిల్లా పోలీసు శాఖ ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృత చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా శ్రేయస్సు కోసం రూపొందించిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.జిల్లాలోని ప్రతి పోలీసు అధికారి , సిబ్బంది శాంతి భద్రతలను కాపాడటం, నేర నివారణను లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ క్రమంలో, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసి, అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ రోజు జిల్లా వ్యాప్తంగా నరసరావుపేట 1వ, 2వ పట్టణ పోలీస్ స్టేషన్లు, నరసరావుపేట రూరల్, చిలకలూరిపేట, నాదెండ్ల, ఎడ్లపాడు, వినుకొండ, ఈపూరు, సత్తెనపల్లి, ముప్పాళ్ళ, నకిరేకల్లు, అమరావతి, గురజాల, దాచేపల్లి, మాచర్ల, వెల్దుర్తి, కారంపొడి, దుర్గి, రెంటచింతల పోలీస్ స్టేషన్ పరిధుల్లో గంజా హాట్‌స్పాట్‌లలో కార్డెన్ అండ్ సెర్చ్, మాస్ చెకింగ్ కార్యక్రమాలు జరిగాయి.ముఖ్యంగా, నరసరావుపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ చుట్టుపక్కల, షాలినగర్, ఎస్ఎస్ఎన్ కాలేజ్ స్మశానవాటికబీ 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో స్వర్గపురి-1, జొన్నలగడ్డ జంక్షన్, ఇస్కాన్ టెంపుల్ వెనుక ప్లాట్లుబీ నరసరావుపేట రూరల్ పరిధిలో ఎన్ఇసి కాలేజ్ వెనుక కాలనీ, అయ్యప్ప స్వామి గుడి, పాలపాడు రోడ్, స్వర్గపురి-2, రావిపాడు రోడ్‌బీ చిలకలూరిపేటలో దొమ్మరి కాలనీ, పురుషోత్తపట్నం బ్రిడ్జి వంటి ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా, తనిఖీలు నిర్వహించారు. ఈ చర్యలు జిల్లాలో నేరాల నివారణకు, శాంతి భద్రతలను కాపాడటానికి దోహదపడతాయని ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు.